నేడు రెండో విడత 'ఈబీసీ నేస్తం'

చిత్తూరు కలెక్టరేట్ : వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద బుధవారం రెండో విడత సాయం అందించనున్నట్లు కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈబీసీ నేస్తం కింద జిల్లాలో మొత్తం 23,668 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.33.50 కోట్లు జమ చేయనున్నట్లు వివరించారు.

ఎర్రచందనం తరలిస్తున్న యువకుడి అరెస్ట్



నిందితుడి అరెస్ట్ చూపుతున్న అటవీశాఖ అధికారులు

పలమనేరు : గంగవరం ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్ద మంగళవారం చేపట్టిన వాహన తనిఖీల్లో రూ.1.54లక్షల విలువైన 10 ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న యువకుడిని అరెస్ట్ చేసినట్లు ఎఫ్ఆర్ఓ నయీమ్‌అలీ తెలిపారు. తమిళనాడు రాష్ట్రం గుడియాత్తం తాలూకా నాయకనేరికి చెందిన రాధాకృష్ణన్(25) టాటా సుమోలో దుంగలను తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నామన్నారు. తనిఖీల్లో ఎఫ్ఎస్ఓలు సుకుమార్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

పలమనేరు : కర్ణాటక నుంచి తీసుకువస్తున్న 480 టెట్రా ప్యాకెట్లను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు డీటీఎఫ్ సీఐ మాధవస్వామి తెలిపారు. రూట్‌వాచ్‌లో భాగంగా తనిఖీలు చేపట్టగా బైరెడ్డిపల్లె మండలం లక్కనపల్లె వద్ద అదే గ్రామానికి చెందిన నంద అనే వ్యక్తి బైక్‌లో మద్యం తీసువస్తూ ఎదురుపడినట్టు తెలిపారు. నిందితుడు బైక్‌తో సహా మద్యం ప్యాకెట్లను వదిలేసి పరారైనట్లు వెల్లడించారు. తనిఖీలో ఎస్ఐలు మస్తాన్‌వలీ, పృథ్వీ, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాను ఎన్నటికీ మరువలేను

- కలెక్టర్ హరినారాయణన్, జేసీ వెంకటేశ్వర్‌కు ఘనంగా వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న కలెక్టర్, జేసీలకు జ్ఞాపికను అందజేస్తున్న నూతన కలెక్టర్ షన్‌మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : చిత్తూరు జిల్లాలో పనిచేసిన అనుభవాలను ఎన్నటికీ మరువలేనని నెల్లూరు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయనతోపాటు జేసీ వెంకటేశ్వర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. హరి నారాయణన్ మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రధానమని, ప్రభుత్వ అజెండాను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న సమయంలో కోవిడ్ రెండో వేవ్, తుపానులు, జిల్లాల పునర్విభజన జరిగిందని వెల్లడించారు. మంత్రులు కె.నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఆర్‌కే రోజా, ఎంపీలు, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని శాఖల అధికారులు సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు పూర్తి సహకారం అందించిన మీడియా ప్రతినిధులు , సమాచార శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జేసీ వెంకటేశ్వర్ మాట్లాడుతూ హౌసింగ్, రీ సర్వే పురోగతిలో కలెక్టర్ హరినారాయణన్ సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. నూతన కలెక్టర్ షన్‌మోహన్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. డీఆర్‌ఓ రాజశేఖర్ మాట్లాడుతూ కలెక్టర్ హరి నారాయణన్ సేవలను జిల్లావాసులు మరచిపోలేరని కొనియాడారు. జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్ హరి నారాయణన్ రాజీ పడేవారు కారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ తులసి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీధర్, డీఈఓ విజయేంద్రరావు, ఆర్‌డీఓలు రేణుక, సుజన, ఎల్‌డీఎం శేషగిరిరావ్, తిరుపతి డీఎంహెచ్ఓ శ్రీహరి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమర్‌నాథ్, వి.కోట ఎంపీడీఓ బాలాజీ, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్ పాల్గొన్నారు.



బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.61,000
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,500
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.75,000
రిటైల్ వెండి గ్రాము రూ.77

ధ్రువీకరణ పత్రాల పరిశీలన

చిత్తూరు అర్బన్: కోర్టులో వివిధ ఉద్యోగాలకు ఎంపికైనా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ఎస్టేట్‌లోని కోర్టు సముదాయంలో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఈనెల 13, 15 తేదీల్లో ఫీల్డ్ అసిస్టెంట్, ఎక్జామినర్, రికార్డు అసిస్టెంట్ పోస్టులకు, 17,18 తేదీల్లో ప్రాసెస్ సర్వర్, 19, 20 ,21, 24తేదీల్లో ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందని వివరించారు.

బండిబాట ఆక్రమణపై ఫిర్యాదు

పలమనేరు : వి.కోట మండలం ఓగు పంచాయతీ నుంచి రెక్కమానుకు మధ్యలోని బండి బాట ఆక్రమణపై ఆర్‌డీఓకు ఇరుగ్రామాల ప్రజలు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఏళ్ల తరబడి వినియోగిస్తున్న బాటను ఓగు గ్రామానికి చెందిన రాజప్ప, సుబ్బమ్మ జేసీబీతో చదును చేసి తమ పొలాల్లో కలిపేస్తున్నారన్నారు. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పశువులను మేతకు కూడా తీసుకెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే తహసీల్దార్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. విచారించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేణు ఆచారి, మంజునాథ్, నారాయణప్ప, మురుగేష్, చలపతి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రముఖులు





సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు



సత్కరిస్తున్న బుల్లెట్ సురేష్

చిత్తూరు కలెక్టరేట్ : నూతన కలెక్టర్ షన్‌మోహన్‌ను మంగళవారం కలెక్టరేట్‌లో పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు హేమంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, వైఎస్సార్‌సీపీ నేతలు బుల్లెట్ అప్పు, ధరణీష్‌రెడ్డి, మునికుమార్ ఉన్నారు.

మంత్రి పదవికే అలంకారం రోజమ్మ



నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుత్తూరు రూరల్: మంత్రి పదవికే ఆర్‌కే రోజమ్మ అలంకారమని మున్సిపల్ చైర్మన్ హరి కొనియాడారు. ఆమె మంత్రి పదవిని చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద వైఎస్సార్‌సీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. హరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంగా ఇచ్చిన మంత్రి పదవికి రోజమ్మ నూటికి నూరుపాళ్లు న్యాయం చేస్తున్నారన్నారు. పర్యాటక రంగంలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మూడోస్థానంలో నిలబెట్టారని వెల్లడించారు. రాజకీయంగా ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా దీటుగా నిలబడ్డారని ప్రశంసించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిస్వార్థ ప్రజాసేవతో ఆమె ఉన్నతంగా ఎదిగారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు గుణశేఖర్, ఏకాంబరం, చిట్టిబాబు, బాలసుబ్రమణ్యం, కుప్పమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, రమేష్ బాబు, ప్రసాద్, మునిరత్నం, అన్నా లోకనాథం, సుదర్శనం, బుజ్జి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తల్లీబిడ్డ సంక్షేమమే లక్ష్యం



పౌష్టికాహారం పంపిణీ

పుంగనూరు: సమాజంలో తల్లీబిడ్డ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న నినాదంతో వైఎస్సార్ పోషణ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కౌన్సిలర్ పూల త్యాగరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని కోనేటిపాళ్యంలో కౌన్సిలర్ గంగులమ్మతో కలసి గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కింద పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని రహమత్‌నగర్‌లో కౌన్సిలర్ సాజిదాబేగం, రాయలసీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్ వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బండిబాట ఆక్రమణపై ఫిర్యాదు

పలమనేరు : వి.కోట మండలం ఓగు పంచాయతీ నుంచి రెక్కమానుకు మధ్యలోని బండి బాట ఆక్రమణపై ఆర్‌డీఓకు ఇరుగ్రామాల ప్రజలు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఏళ్ల తరబడి వినియోగిస్తున్న బాటను ఓగు గ్రామానికి చెందిన రాజప్ప, సుబ్బమ్మ జేసీబీతో చదును చేసి తమ పొలాల్లో కలిపేస్తున్నారన్నారు. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పశువులను మేతకు కూడా తీసుకెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే తహసీల్దార్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. విచారించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేణు ఆచారి, మంజునాథ్, నారాయణప్ప, మురుగేష్, చలపతి పాల్గొన్నారు.

అనుమానంతో మహిళ హత్య



ఘటనాస్థలంలో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

చిత్తూరు అర్బన్: నగరంలోని శేషాచలపురం యానాదికాలనీలో సోమవారం రాత్రి ఓ మహిళను ప్రియుడే అనుమానంతో హత్య చేశాడు. మంగళవారం ఎస్ఐ రామకృష్ణ వివరాలు వెల్లడించారు. కాలనీ చెందిన కస్తూరి (45)కి ముగ్గురు పిల్లలు. భర్త శేషయ్య అనారోగ్యంతో ఏడాదిక్రితం మరణించాడు. కుమార్తె కూడా మృతి చెందింది. కుమారులకు వివాహమై పిల్లలున్నారు. అలాగే శేషాచలపురానికి చెందిన శ్రీరాములు (52) వేధింపులు తాళలేక భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో కొన్ని నెలల క్రితం కస్తూరితో శ్రీరాములకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇద్దరికీ మేకలు ఉండడంతో ప్రతిరోజూ వాటిని మేత కోసం ఊరు చివరికి తోలుకెళ్లేవారు. కొన్ని రోజులుగా కస్తూరి వేరే వ్యక్తులతో మాట్లాడుతోందని శ్రీరాములుకు అనుమానంగా ఉండేది. సోమవారం మేకలను మేతకు తీసుకెళ్లిన సమయంలో ఇరువురూ ఈ విషయమై గొడవ పడ్డారు. దీంతో శ్రీరాములు కోపం పట్టలేక తన చేతిలోని దోటి కొంకితో కస్తూరిపై దాడి చేశాడు. ముఖం, తల వెనుకభాగంపై విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు. సాయంత్రం 6.30 గంటల సమయంలో ఇంటికి చేరుకున్న మేకలతో కస్తూరి రాకపోవడంతో కుటుంబీకులు గాలింపు చేపట్టారు. రాత్రి 10 గంటల సమయంలో ఊరి చివరన పొలాల్లో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మంగళవారం ఉదయం డీఎస్పీ శ్రీనివాసమూర్తి, తాలూకా సీఐ గంగిరెడ్డి హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. క్లూస్‌టీంను రప్పించి దర్యాప్తు ప్రారంభించారు. నిందుతుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఆదర్శనీయులు 'పూలే'



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ షన్మోహన్ తదితరులు

చిత్తూరు కలెక్టరేట్ : జ్యోతిరావుపూలే జయంతిని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ షన్‌మోహన్, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య తదితరులు పాల్గొన్నారు. పూలే ఆశయాల సాధనకు అందరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి సమాజానికి ఆదర్శనీయంగా దిశానిర్దేశం చేసిన మహనీయులు పూలే అని కొనియాడారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నాటి గురువులతో విద్యార్థులు

పలమనేరు: పట్టణసమీపంలోని జీఎల్ఎస్‌ఫామ్ జెడ్పీ హైస్కూల్‌లో 1996–97 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో మంగళవారం ఒక్కటయ్యారు. అప్పటి గురువులను సన్మానించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పూర్వ వి ద్యార్థి మునెప్ప కుటుంబసభ్యులకు రూ.50 వేలు విలువజేసే పాడి ఆవును అందించారు.

పూలే మార్గం అనుసరణీయం



పలమనేరు : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



సదుం: కార్యక్రమంలో పాల్గొన్న పెద్దిరెడ్డి



కుప్పం : నివాళిలర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్

పలమనేరు: బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపి వారి అభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్‌పూలే అని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల రక్షణకు పూలే చేసిన పోరాటం అనుసరణీయమన్నారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, నాయకులు మురళీకృష్ణ, మండీసుధా, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక బీసీ హాస్టల్ వద్ద జిల్లా బీసీ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు లక్ష్మీపతి ఆధ్వర్యంలో, సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్, సీపీఎం ఆధ్వర్యంలో, బీసీఫ్రంట్ ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.

సదుం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి ఆదర్శనీయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, సీతాపతి, అన్నారెడ్డి, మునిరామయ్య పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరులో పూలే జయంతిని బీసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎస్‌వీరమణ, గురుస్వామి, నారాయణస్వామి, నాగభూషణం పాల్గొన్నారు.

సోమల: కందూరు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి ఎంపీపీ ఈశ్వరయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ మసూద్, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపంజాణి: తహసీల్దార్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి తహసీల్దార్ హనుమంతు నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. వీఆర్వో సుబ్రమణ్యం ఆచారి, సిబ్బంది పాల్గొన్నారు.

వి.కోట: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యువరాజు ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పం: మున్సిపల్ కార్యాలయంలో జ్యోతీరావ్ పూలే చిత్ర పటానికి చైర్మన్ డాక్టర్ సుధీర్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ నరసింహ ప్రసాద్ కలసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైస్ చైర్మన్లు మునుస్వామి, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం: మండల సచివాలయం వద్ద జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో ఎంపీడీఓ హేమమాలిని, తహసీల్దార్ లోకేశ్వరరావు, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎంఎస్‌పీ, బాస్ నాయకులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్లలో పూలే జయంతిని బీసీ సెల్ మండల అధ్యక్షుడు నూరేషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో పూలే చిత్ర పటానికి వివిధ కుల సంఘాల నాయకులు నివాళులర్పించారు.

బాధ్యతగా పనిచేయాలి

బైరెడ్డిపల్లె : సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప తెలిపారు. మండలంలోని లక్కనపల్లె సచివాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. పథకాల లబ్ధిని అర్హులైన వారందరికీ అందాలని తెలిపారు.

జగనన్నే మాకు అండ



పుంగనూరు : ఎంసీపల్లెలో పథకాల ప్రచారం

పుంగనూరు: జగనన్నే మాకు అండ అంటు ప్రజలు ఎంతో సంతోషంగా ఆహ్వానిస్తూ మద్దతు ఇస్తున్నారని పీకెఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎంసీపల్లెలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డితో కలసి జగనన్నే మా భవిష్యత్తు..మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల అమలను తెలుసుకున్నారు. సచివాలయ కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, నాయకులు జయరామిరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, సురేంద్రరెడ్డి, రమణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో...

మా నమ్మకం నువ్వే జగన్ ...జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ఐదవ రోజు అపూర్వ స్పందన లభించింది. మున్సిపాలిటిలో చైర్మన్ అలీమ్‌బాషా, రాయలసీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో 31 వార్డులలో కౌన్సిలర్లు, పార్టీ ప్రతినిధులు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ, మండలం



సదుం మండలం పుట్టవారిపల్లెలో..,

లో జగనన్నే మా భవిష్యత్తు..మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి మంగళవారం ప్రజలనుంచి మంచి స్పందన లభించింది. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కౌన్సిలర్లు మురళీకృష్ణ, శాంతి రమేష్, శ్యామ్‌సుందర్‌రాజు, నాయకులు సీఎస్ నవీన్, గోపాలకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుహేల్ పాల్గొన్నారు. మండలంలోని జగమర్ల పరిధిలో సర్పంచ్ విజయ్ పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): పాళెం పంచాయతీలో మంగళవారం పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, కరపత్రాలను అందజేశారు. నాయకులు మునీశ్వర, వినాయక, మునస్వామి, మధు పాల్గొన్నారు.

సదుం: భట్టువారిపల్లెలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ ఉషారాణి, నాయకులు దాము, రాజశేఖర్, వినోద్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పుట్టవారిపల్లెలో సర్పంచ్ చర్ల శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ కె.రామచంద్రయ్య, నాయకులు మురళీమోహన్, ప్రభాకర్ రెడ్డి, శైలజ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు మున్సిపాలిటీలో పథకాల ప్రచారం

సోమల: ఇరికిపెంట పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, నాయకులు సూరిరెడ్డి, సరస్వతమ్మ, బ్యాంక్ రమణ, గంగాధరం, ఈశ్వరయ్య, అమాస మోహన్, నాగేశ్వరరావు, ప్రభాకర, మంజునాథ, నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : మండలంలోని ఆల్లపల్లె, ధర్మపురి, బైరెడ్డిపల్లె-1 సచివాలయ పరిధిలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, సర్పంచ్‌లు రమణారెడ్డి, వెంకటేష్, బాలకృష్ణగౌడు, ఝాన్సీలక్ష్మీ, చంద్రమౌళి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట, బొమ్మరాజుపల్లె, అమ్మరాజుపల్లెలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలసి ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, మూకయ్య, వైస్ ఎంపీపీ అంజమ్మ, మండల కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సర్పంచ్‌లు అరుణ, నాయకులు మునిరాజ, అమరనాథ రెడ్డి, హేమచంద్ర పాల్గొన్నారు.

చౌడేపల్లె: దిగువపల్లె పంచాయతీ పరిధిలో సర్పంచ్ సోని, పార్టీ శ్రేణులతో కలిసి పాల ఏకిరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డూరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగతిలో సర్పంచ్ షంషీర్‌బాషా, డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, ఆయా పంచాయతీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

వైఎస్సార్ బీమా అందజేత

సోమల: కందూరు పంచాయతీ తుడుంవారిపల్లెకు చెందిన రెడ్డెప్ప కుటుంబానికి ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచ్ మసూద్ వైఎస్సార్ బీమా రూ.10 వేలను తక్షణ సాయంగా అందజేశారు. రెడ్డెప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు.

మహాశివుని సేవలో సుధీర్‌రెడ్డి



సోమల: మండలంలోని నంజంపేటలో నూతనంగా విగ్రహ ప్రతిష్ఠ చేసిన శ్రీగౌరిదేవి సమేత గార్గేయ లింగేశ్వరస్వామిని మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగాధరం పలువురు నాయకులు పాల్గొన్నారు.

దర్గాకు గ్రిల్స్ వితరణ

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు సమీపంలోని సయ్యద్ షావల్లీ దర్గాకు లయన్స్ క్లబ్ వారు రూ.40వేలు విలువజేసే ఇనప గ్రిల్స్‌ను వితరణగా అందజేశారు. దర్గా చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడు పోకల తాతయ్య, లయన్ మహమ్మదాలీ, రాజేంద్ర పాల్గొన్నారు.

కనుమరుగయ్యే టీడీపీలో ఎవరైనా చేరతారా?

రొంపిచెర్ల: తాము ప్రాణం ఉన్నంత వరకు వైఎస్సార్‌సీపీలోనే ఉంటామని జాండ్లవారిపల్లె పంచాయతీ దుస్సావారిపల్లెకు వైఎస్సార్‌సీపీ నాయకులు దేవులపల్లె వెంకటనాగిరెడ్డి, దేవులపల్లె యర్రంరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మాట్లాడుతూ టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఇంటికి వచ్చి మాట్లాడినంతా మాత్రాన పార్టీ మారినట్లు కాదన్నారు. తాము మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంటే ఉంటామని చెప్పారు. కనుమరుగయ్యే టీడీపీలోకి ఎవరైనా పోతారా అని ప్రశ్నించారు.

మా మద్దతు మంత్రి పెద్దిరెడ్డికే

రొంపిచెర్ల: రానున్న ఎన్నికల్లో మా మద్దతు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికేనని ఎస్‌ఎస్‌యూఐ జాతీయ కో ఆర్డినేటర్ వసీంఅక్రమ్ అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ పుంగనూరుకు చెందిన వ్యాపారవేత్త రామచంద్రయాదవ్ అనారోగ్యంతో ఉన్న తనను కలిశాడని తెలిపారు. ఆరోగ్యం కుదుట పడితే వైఎస్సార్‌సీపీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెంకటేగౌడ



పలమనేరు: పట్టణంలోని పాతపేటలో మంగళవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మెన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, నాయకులు మండీసుధా, శ్యామ్, హైదర్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతులకు తన కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ ట్రైస్కూటర్లను పంపిణీ చేశారు.

సంఘమిత్ర కుటుంబానికి సాయం

గంగవరం: మండలంలోని గండ్రాజుపల్లె సంఘమిత్రగా పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కృష్ణప్ప కుటుంబానికి యూనియన్ చేయూతనిచ్చింది. సంఘమిత్రల మండల యూనియన్ తరఫున ఆయన కుటుంబానికి మంగళవారం రూ.25 వేలను ఆర్థిక సాయంగా అందజేశారు.